గొల్లపూడి కాలమ్

# పెళ్ళాం కథ

దాదాపు పాతికేళ్ళ క్రిందట 'మాంగల్యానికి మరో ముడి' ఆనే సినిమా రాశాను. ఆప్పటికే ఆది పదేళ్ళముందు తీశారని చూసినవాళ్ళన్నారు. ఇప్పుడు తలుచుకొన్నా–ఇప్పటికీ పదేళ్ళ ముందున్నదేమొననిపిస్తుంది. కారణం ఈ మధ్య ఇరాన్‌లో ఓ ఇల్లలి కథ.

టె హరాన్‌లో ఓ ఇల్లాలు భర్త మీద కేసు పెట్టింది. కారణం ప్రతీ రోజూ తాగి ఇంటి కొచ్చి చావగొడొతున్నాడట. 'ఓ బిడ్డ పుట్టాకయినా ఈ కొట్టుడు ఆపుతాడని ఆశ పడ్డాను. కాని తర్వాత మరె ఎక్కువయిపోయింది'అంది ఆ ఇల్లాలు.

మరి ఈ కేసు దేనికి? విడాకులకా? కాదు. కొట్టకుండా భర్తని వారించడానికా? కాదు. 'మా ఆయనది ముష్కరమైన స్వభావం. కనక–ఆయన రోజూ కాకుండా వారానికి ఒక్కసారి మాత్రం కొట్టేటట్ట ఆయన మాట ఇవ్వాలి'–ఇందుకూ ఆమె కోర్టును ఆశ్రయించింది!

మరి భర్తగారు ఏ మంటున్నారు? 'కొట్టకపోతే పెళ్ళానికి మొగుడు మీద భయం పోతుంది. నాలుగు తగిలిస్తే– భర్తంటే భయం, గౌరవం వుంటుంది' ఆంటాడు.

ఈ ఇల్లాలి పేరు సీతమ్మ, ఈ భర్త పేరు వీరయ్య ఆని మార్చినా మన దేశానికి ఈ కథ సరిపోతుంది. పాతికేళ్ళకిందటి నా సినిమాకీ సరిపోతుంది.

సినిమాలో నాలుగిళ్ళ చావిడి. గిరిజ మహాపతివ్రత వేషం వేసింది. మెడలో చాటంత మంగళసూత్రాలు. తన వాటాలోంచి పరుగున నలుగురి మధ్యకీ వచ్చేస్తూంటుంది.'మా ఆయన మళ్ళీ కొట్టారు' ఆంటుంది. ఇది ఆమె పెర్మనెంట్ డైలాగ్. వాటాల్లోని వాళ్ళంతా 'నువ్వు మహాపతివ్రతవీ, ఉత్తమాఇల్లాలివె కనక–ఈకష్టాలుసహిస్తున్నావమ్మా'అంటారు. ముఖం చాటంత చేసుకొని మంగళసూత్రాలు కళ్ళకద్దుకొంటుంది. ఈలోగా వాటలోంచి భర్త 'సావిత్రీ' ఆని ఉరుముతాడు.(ఆ ఆరుపు డైరెక్టరు విశ్వనాథ్ గారిది) వెంటనే 'వస్తున్నానండీ' ఆని ఆణకువగా లోపలికి పారిపోతుంది.

సినిమా ఆంతా ఆమె కథ ఇంతే.ఇది వాటాల్లో వాళ్ళకీ ఆలవాటయిపోయింది.

'మా ఆయన మళ్ళీ కొట్టారు' అనగానే

'అనెయ్యవయ్యా' అని రొటీనుగా అంటాడు అల్లు.

'నువ్వు మహాపతివ్రతవి,--'

చాలు ఆమెకి.లోపలికి వెళ్ళిపోతుంది.

పాతికేళ్ళ తర్వాత టె హరాన్ సీత కథ పేపర్లో చూడడం జరిగింది. వివాహమనే వ్యవస్థని పీటముళ్ళు వేసి బిగించి 'సంప్రదాయ'మనే బంగారు గొలుసులతో స్త్రీని ఇంటికి ముడిపెట్టిన సందర్భమిది.

ఇదే ఇంగ్లండులో ఏమవుతుంది? వాళ్ళుండేది చలి ప్రాంతం. తలుపులు బిడాయించిన ఇళ్ళల్లో వాళ్ళు రహస్యం మాట్లాడుకొన్నట్టు కబుర్లు చెప్పుకొంటారు. మన దేశంలో పొలాల్లో ఆరిచినట్టు కేకలు వెయ్యనక్కరలేదు. భర్తకి కోపం వచ్చి గొంత పెంచితే-కేవలం గొంతు పెంచితే చాలు- భార్యకి కోపం వస్తుంది.

'నా మీద ఆలా గొంతెత్తి మాట్లాడకు' అని హెచ్చరిస్తుంది.

ఇంకాస్సేపు ఆలా చేస్తే ఆవిడకి కళ్ళనీళ్ళు వచ్చేస్తాయి. కేకలు, జుత్తుపీక్కోడాల దాకా వాళ్ళ కథ వెళ్ళ నక్కరలేదు. రెండు సార్లు మొగుడు ఆరిస్తే-ఆమె ఇంట్లోంచి బయటికి నడిచిందనామాటే!

'వివహం' ఆనే వ్యవస్థ-ఇంకా చాలా దేశాలలో పటిష్టంగానే వుంది.ఇప్పుడిప్పుడు -మన దేశంలో వెర్రితలలు వేయడం మొదలెట్టింది.పెళ్ళయి  పదినెలలయినాకాని ఓ అమ్మాయి భర్త దగ్గర విడాకులు తీసుకొన్న కథ నిన్ననే విన్నాను 73 ఏళ్ళు కాపురం చేసి 84 వ యేట పోయిన పెళ్ళాం స్మారకార్థం పదిపేజీల పుస్తకాన్ని ప్రచురించిన 88 ఏళ్ళ పెద్దమనిషినీ నిన్ననే చూశాను.

టె హరాన్ 'సీతమ్మ', మాంగళ్యానికి మరోముడి గిరిజలు ఈ వ్యవస్థకి పారిహాసికలు కారు. ఆలోచనకి ఆవకాశం యివ్వకుండా 'విశ్వాసా'లో విచిత్రమయిన మనశ్శాంతిని వెదుక్కొంటున్న ఆరుదయిన ఉదా హరణలు.

(రచయితని www.gollapudimaruthirao.com లో కలుసుకొన వచ్చును)